# శ్రీమద్రామాయణము

## గేయ కావ్యము

రచన:
"కళాసరస్వతి", "నాటక కళాప్రపూర్ణ"
ధూళిపాళ
సీతారామశాస్త్రి
రంగస్థల, సినీ నటులు

# ప్రార్థన

శ్రీ విఘ్నేశా - శ్రితజన పోషా
మూషిక వాహన - మునిజన వందిత
తొండపు మోమయ్య - తోరంపు బొజ్జయ్య
విఘ్నములు బాపయ్య - వేడెదను వెనకయ్య 1

నవమాసములు మోసి - ననుగన్న తల్లికి
ప్రేముడిమై నన్నుఁ - బెంచిన తండ్రికి
వర కవిత నేర్పిన - గురుదేవునకును
వాగ్దేవి వాణికి - ప్రణుతింతు నుదురంట 2

శ్రీకరమై - నిశ్శ్రేయ సమిడనై
మంగళకరమౌ - మహి నీ చరితము
వదలక నెప్పుడు - హృదినే బాడెద
తప్పుల నెన్నకు - దాశరథీ 3

ఆది లక్ష్మివి - వేదమాతవు
భూమీజాతవు - భువన మోహినివి
లలినే వ్రాయుదు - నిలనీ చరితము
అమ్మలకమ్మా - యిమ్ముగబ్రోవుము 4

అంజనా పుత్రా - యకలంక చరితా
కనకాద్రి నిభధీర - కమనీయ రూపా
పతిత రక్షకా - పరమ పావనా
కావుము నన్ను - కరుణ మీఱగ 5

కవినే గాను - గానము రాదు
సలలిత నాదము - సమముగ నిలువదు
నా గురుదైవము - నమ్మిన స్వామి
హనుమద్భక్తిని - నారంభించితి 6

# శ్రీ హనుమ స్తుతి

Hanuman image

శ్రీరామ దూతా - శ్రీ ఆంజనేయా
ప్రణుతింతునీ - పాదపద్మమ్ములంటి
ఎక్కడెవ్వారికిని - దిక్కునీవేకద
నీ పాదముల నమ్మి - నేకపిత మొదలిడితి

|| శ్రీరామ దూతా ||

# బాల కాండము

## కథాప్రారంభము

పల్లవి:
శ్రీరామ శ్రీరామ యనరండీ
శ్రీరామ నామ సుధ గ్రోలండీ ||

భవ్యమైన మన - భారత భూమిని
మోక్షపురములను - ముఖ్యమైనదై
వరలు నుత్తరపు - వైపున నొక్కట
అయోధ్య నగరం - బత్యుత్తమమై 1

కష్టమ్ము లేవైన - కఱవులె వియైనను
దరికిసైననురావు - దశరథావనికి
అధర్మమనునది - అసలేలేదు
సత్యము ధర్మము - సమముగ నడచునను 2

వేదశాస్త్రముల - విజ్ఞాన నిధులు
నిరతాగ్నిహోత్రుల - ప్పురిబ్రహ్మకులులు
వన్నె గన్నారలే - యన్ని జాతులవారు
సౌఖ్యముగ జీవనము - సల్పుచున్నారలు 3

దానికి ఱేఁడు - దశ**రథ** నాముడు
కరుణకు నెలవగు - వరగుణ నిలయుఁడు
అరియన నోర్వని - యధిక విక్రముఁడు
పరిపాలించెను - **ప్రథ**, నాపురమును 4

పెండిలి యాడెను - ప్రేమమెలర్పగ
సలలిత చిత్తల - చంద్రనిభాస్యల
వారినామములు - వరుస క్రమమున
కౌసల్య, సుమిత్ర - కైకేయి యననొప్పె 5

సుమశరనిభుడౌ - సుందరు డాతఁడు
మరుపూముల్కుల - మదవతులను గూడి
విరిశర సౌఖ్యము - వేలము పొందుచు

సుఖముగ నుండెను - సురవరు నీడుగ 6

సంతతి లేమిని - సద్గతి లేదని
సంపదలవి, ని - స్సారము లేయని
పుత్రవాంఛ మది - బొంపిరి వోవగ
భూతల నాధుఁడు - బొగులుచు నుండెను 7

పుణ్యమూర్తులౌ - భూమీ సురులను
ముక్తసంగులౌ - ముని వరేణ్యులను
ఆహ్వానించి స - మర్చన జేసెను
పుత్రకా(కౌ ?)మేష్టిని - పూరితి జేసెను 8

యజ్ఞ పూరుషుం - డావిర్భవించి
పాయస పాత్రనిడి - పత్నుల కిమ్మనె
ముగ్గురు సతులును - ముదమున గుడిచిరి
గర్భము దాల్చిరి - కాంతలు మువ్వురు 9

కనియెను కౌసల్య - కమనీయ గాత్రుని
రాజీవ నేత్రుని - రామచందురుని
భరతుని కైకమ్మ - సురుచిరు గాంచెను
కనియె సుమిత్ర, ల - క్ష్మణుని, శత్రుఘ్నుని 10

రమానాధుడే - రామచంద్రుడై
ఆదిశేషుడే - యాలక్ష్మణుడై
శంఖ, చక్రములు - శత్రుఘ్న భరతులై
భువి నుదయించిరి - రవికుల మలరగ 11

ఆడిరి సురనారు - లాకాశ వీధిని
పాడిరి గంధర్వులు - పాటల నింపుగ
కూడిరి బంధులు - కూరిమి మీఱగ
వీడిరి భయములు - విబుధు లెల్లరు 12

వేద శాస్త్రవిధి - వేడ్కలు జరిపిరి
పట్టు వస్త్రముల - గట్టబెట్టిరి
బంగరు టూయలల - బరుండ బెట్టిరి

రఘు నందనులకు - లాలి పాడిరి 13

బంగరు గజ్జెల - పదముల గట్టిరి
రమణీయంబుగ - రామచంద్రుడు
దాఁటు లిడుచుండెను - తల్లుల కందక
త్రైలోక్య నాథుఁడు - తానేయనగ 14

నలువురు నేర్చిరి - నాల్గవేదములు
సకల విద్యలను - చతురిమ గాంచిరి
చక్కదనములను - స్మరు నోడించిరి
చూపరులకు కడు - జోద్యము గొలిపిరి 15

ఓలగమున ఙే - డొకనాడుండగ
విశ్వామిత్రుఁడు - విచ్చేయుట విని
తోడనె తాఁజని - తోడ్కొని వచ్చి
అర్ఘ్య పాద్యమిడి - అయ! మీ రాకకు 16

కారణ మేమన - కౌశికుడప్పుడు
యజ్ఞ రక్షణకు - నడిగెను రాముని
విస్తుపోయియా - విభులాధిపుఁడు
నయమున బలికెను - నాల్గు పలుకులిటు 17

చెట్టుకు పుట్టకు - గట్టిగ మ్రొక్కి
ఇష్టసిద్ధికై - యిష్టిని సలిపి
కని పెంచిన నా - కన్నతండ్రిని
ఎట్టు లంపుదును? - నట్టడవుల కని 18

నూనూగు మీసాలు - నునుపెక్కనే లేదు
కఱకు రక్కసిమూక - బరిమార్చుటెట్లు?
కరయుగ మ్మొకింత గరుసెక్కనేలేదు
మనుజాశనుల బట్టి - మ్రందించుటెట్లు? 19

రాముండు లేకున్న - నేమమ్మ లేదు,
రాముండు లేకున్న - రాజ్యమే లేదు,
రాముండు లేకున్న - బ్రతుకుండబోదు

పంపజాలను తొలి - బాలునే ననగ, 20
కడునాగ్రహంబునన్ - గాధి సూనుండపుడు
భగభగ న్మండుచును - బహుసెగ్గ లాడంగ
వశిష్ఠ మునివర్యు - వాక్కునుఁ గైకొని
ప్రతితోడ నంపెను - రామలక్ష్మణులను 21

మునిలోక మాన్యుడు - ముందునడువగ
వారివెంటనే - వరగుణి రాముడు
రాముని నీడను - లక్ష్మణ స్వామి
ముమ్మూర్తుల వలె - బోవుచునుండిరి 22

సరయూ నదినిం - దరిసి బాలురకు
కార్యసిద్ధికై - కౌశికుడిడియెను
బలాతిబలలను - బంధుర విద్యల
కదల సాగిరి - కడువడి మీఱగ 23

కోపమున పైఁదూకి - గోండ్రించు తాటకిని
విడిచి, యొక కోలనె - పడవేయ రాముండు
ముందునకు సాగిరి - ముద మొదం బొదలగ
ఇష్టి విబుధులకెల్ల - తుష్టిగా సాగెను 24

క్రూర రక్కసుల - గూడనిడికొని
మారీచ సుబాహులు - జేరి గగనమున
అస్రమాంసముల - యజ్ఞ గుండముల
క్రుమ్మరించుటకు - గుండల నెత్తగ 25

కన్నెఱ బాటిన - గాధిసూనుడు
చూచె రాసుతుల - సుందరరూపుల
వెంటనె రాముడు - వేసెను భల్లము
సుబాహు డొరిగెను - సురిగె మారీచుడు 26

తపసి కౌశికుడు - తద్ద ముదంబున
ఆశీర్వదించె నపు - డా, రామచంద్రుని
ఆదట సాగిరి - యరణ్య పథమున
నదులు నదమ్ముల - నఖిల వనంబుల 27

మున్యాశ్రమంబుల - ముదమున గనిరి
కౌశికు డొసగెను - కౌసల్య సుతునకు
మంత్ర పూతమౌ - మహాస్త్రములను
ధర్మ రక్షకగు - కర్మాచరణకు 28

ముగ్గురు గూడి - ముచ్చటలాడుచు
నచ్చోటు వాసి - యరుగుచునుండగ
రాయితగిలి, శ్రీ - రాముని కాలికి
ముగుద యొకతె తన - ముందు నిలిచెను 29

భర్త శాపమున - పడుకై నిల్చిన
ఆమెయె యహల్య - యతి పతివ్రత
చేసిన తప్పుకు - శిక్షతప్పునా ?
కర్మము తప్పదు - కంజజునకేని 30

రాముని పదనీ - రజరజమదిప్ర
క్షాళన చేసెను - కామిని పాపము

రాతిని చక్కని - రమణిగ జేసి
గౌతమ మునికిడె - నూతన కుతుకము 31

ఆదట **మిథిల**కు - నరిగిన తోడన
అందిరి జనకుని - యాతిథ్యములను
మునివరు నానతి - గొనియా రాముఁడు
ఎక్కిడ బూనెను - ముక్కంటి వింటిని 32

బాలుని గనుగొని - హేళన సేసిరి
అర్భకుడితడని - యందఱు దలచిరి
పృథ్వీజ మాత్రము - ప్రేమభావమును
**కలువల** నేలెడి - కన్నులఁ దెలిపెను 33

గారాము మీఱగ - కల్యాణ రాముడు
స్మరహరు వింటిని - విఱిచెను ఫెళ్ళున
దశదిశలెల్లను - దద్దరిల్లెను
సిగ్గున వీరులు - దిగ్గన నేగిరి 34

సీత, ధరాజాత - చెలువల మేల్బంతి,
ఒప్పుల కుప్పదా - నోరచూపు జూచెను
త్రిభువన నాథుడు - రిపుజన భీముడు
వలపూర సీతను - వాల్గంట గాంచెను 35

దృష్టు లేకమై - ఇష్టములయ్యేను
మనసు లొక్కటై - మైమఱపించెను
తహతహలాడిరి - తన్మయత్వమున
కల్యాణ గడియను - గాంక్షించు చుండిరి 36

జనకుడు చారుల - జవమున నంపెను
అరిగిరయోధ్యకు - నరీణ జవమున
పివాహ పత్రిక - పిభున కొసంగిరి
ఆనంద వార్ధిసి - నయ్యాజి తేలెను 37

సుతులును సతులును - సుమతులు సామంతులు
వంది మాగధులు - వరరణపీరులు
కపి బృందములుం - గాయక వరులును
గములు గములుగా - గదలి వచ్చిరి 38

బంగారు రతనాల - భాజనములతో
గమగమలాడెడి - కర్పూర హారతుల
ఎదురేగి జనకుడు - కదియించె పిడిదికి

కుశల ప్రశ్నలు - గూరిమి జరిగెను 39

మేళ తాళములు - మెండుగ మ్రోగఁగ
అత్తరు పన్నీరొ - త్తుగ జల్లుచు
అగరు ధూపముల - నావటించిరి
మల్లె సరంబుల - గొల్లగ వేసిరి 40

చెలువం బొప్పగు - చలువ పందిరులు
రమణులు తీర్చిన - రంగవల్లులు
ఎచ్చోట గాంచిన - ఇంపైన వేడుకలు
ఏనోటపిన్నా - యీ పెండ్లి ముచ్చటలె 41

మణి మయ సరములు - మాణిక్య పీఠములు
బంగరు భూషలు - పట్టు వస్త్రములు
అందటి కొసంగి - యవసిజ పెండిలి
జనకు డొనర్చెను - జగములు మెచ్చగ 42

తన తమ్ముని కూతులైన - వనజాక్షుల ముప్వురను
క్రమమొప్పగ భూమిజాని - రాముని సోదరులకిచ్చి
అదే మంటపంబునందు - ఆత్మమోద మిగురొత్తగ
పెండ్లిజేసెసు మనసులె-ప్రియమందగడెందమందు 43

నవమాసములు మోయ - సైతినే సినుగాని

సినుపడిచి మనజాల - సిముసంబుకూడ
పడతులకు సిలలోన - పతియెదైవమ్మ
అత్తమామల నుల్ల - మలరింప వమ్మా 44

పోయిరా, నాతల్లి - పోయిరావమ్మా
అనుచు ముద్దాడ, సీ - తమ్మను తనతల్లి
సీతమ్మ కన్దోయి - చిఱుచెమ్మగిల్లె

జనకుడు కని వగం - జనదంచుఁబల్కె 45

చిఱుకాళ్ళ పారాణి - చెలువ మెచ్చుచునుండ
బ్రహ్మపేసిన ముడుల్ - ఫలమునకు రాగా
బుగ్గలకు కాటుకలు - సిగ్గులను గూర్పగ

కల్యాణపుం బొట్లు - కాంతులనుపెదజల్ల 46

దేవత లెల్లరు - దీవనల నీయగ
అలరి పుణ్యాంగనలు - హారతుల నెత్తగ
వేలాది పౌరులు - వెనువెంటరాగ
పసుపు బట్టల తోడ - బల్య దంపతులప్డు 47

కదలుచు నుండిరి - కనుల పండువుగ
సిరిపూబోడియె - సీతమ్మగానై
రమాధవుడు - శ్రీ రామచంద్రుడై
మిథిలాపురి విడి - ముందుకు సాగఁగ 48

## పరశురాముడు

పల్లవి:
ఎవడవుర నీవు, ఎక్కడి వాడవు?
ఎవడి బిడ్డవు, ఎక్కడి కేగెదు?

అనుపల్లవి:
రాజులను, రారాజులను
రణధీరులను, ఘనవీరులను
ప్రాణము తీసిన - భార్గవ రాముని
అనుమతి లేకయే - అడుగు వేయకు ||ఎవడవుర నీవు||

చరణం 1:
విజయుడ, నేన - తివిక్రముండను,
రాకుల మంతను - రాయిడి పెట్టి
గాజులుదొడిగిన - ఘన వీరుండను
వీరుడనునే ధీరుడను, గంభీరుడను ||ఎవడవుర నీవు ||

చరణం 2:
అబ్బనడుగు నీ- యబ్బనడుగర
జబ్బ చరచి నే - దెబ్బ వేసితే
యక్షుడైన ఫా - లాక్షుడె యైనను
కిక్కురు మనకను - కీడ్వడి యెదరు ||ఎవడవుర నీవు ||

చరణం 3:

పేరుడపేన్ - రణధీరుడ పేసియు
పింటిని నెక్కిడి - పిజయము గొమ్ము
కానిచో పెంటనే - కాళ్ళు పట్టుము
పిజయము నాకిడి - పెడలు మిప్పుడె || ఎవడవుర నీవు ||

అనవుడు రాముం - డతిశాంతంబుగ
పిల్లుం జేకొని - యల్లెం గూరిచి
తొడిగి శరమ్మును - పిడిచెదననగ
బమ్మెర వోవుచు - భార్గవ రాముడు 49

పిడువకు శరమును - పిష్ణుడపీవని
అగ్గలంబుగా - నుగ్గడించెను
ఆనందముతో - నాశీస్సులనిడి
వచ్చిన దారిని - వైళంబేగెను 50

పుడమిలోనసె - పుణ్యముసంగెడి
అయోధ్య జేరిరి - యందఱు కలిసి
పూజలొనర్చిరి - పుణ్యాంగనలు
హారతులిచ్చిరి - పాఱుతలెల్లరు 51

నాదధ్వనులు - నభమున మ్రోగెను
పిరిసోన వానలు - పిరిపిగ కురిసెను
అయోధ్యవాసులు - యానందంబున
రామరామయని - రయముగ పాడిరి 52

ఇది శ్రీహనుమచ్చరణారపింద మిళిందాయమాన మనోవైభవ, ధూళిపాళ శంకరయ్య రత్నమ్మల తనూభవ, సుజన పిధేయ, కళాసరస్వతి, నాటకకళా ప్రపూర్ణేత్యాది బిరుదాంకిత సీతారామశాస్త్రి ప్రణీతంబైన గేయరామాయణ కావ్యమందు బాలకాండము

శ్రీ హనూమద్రామార్పణమస్తు

శ్రీ శ్రీ శ్రీ